శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,మార్చి30,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో53.492 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎస్‌కెఎఫ్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 330 కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.936 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# కన్నుల పండుగగా ఉగాది వేడుకలు





**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. ఈ ఏడాది పాడిపంటలు, పరిశ్రమల స్థాపనతో జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. తిక్కన ప్రాంగణం తెలుగుదనంతో శోభాయమానంగా మారింది. తోలుత మూర్తీభవించిన తెలుగు సాంప్రదాయ వస్త్రధారణతో ముచ్చట గోల్పుతూ విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లకు వీనులవిందైన మంగళ వాయిద్యాల మధ్య అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఇతర అధికారులు తోడు రాగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉగాది వేడుకలను ఘనంగా ప్రారంభించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ వైష్ణవి ఆలపించిన ప్రార్ధనాగీతం తెలుగుదనానికి నిండుతనం చేకూర్చింది. అనంతరం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఆశిస్తూ అర్చకస్వాముల బృందం వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం బ్రహ్మశ్రీ ఆలూరి శిరోమణి శర్మ పంచాంగ పఠనం చేసారు. ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణంతోనే పుణ్యఫలాలు కలుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం పేరుకు తగ్గట్టుగా చాలా సున్నితమైన సంవత్సరమని అన్ని విధాలుగా ఆశావహ దృక్పథంతో కొనసాగుతుందని, రాజు స్థానంలో సూర్యుడు మంత్రి స్థానంలో చంద్రుడు ఉన్నందున సమృద్ధిగా వర్షాలు పడతాయని అన్నారు. ఆదాయ వ్యయాలు రాశులను బట్టి మారుతున్నప్పటికీ, మొత్తానికి 96 వ్యయం, 93 ఆదాయంగా సుస్థిరమైన పాలన కొనసాగుతుందన్నారు. వైభవోపేతంగా జరిగిన ఉగాది వేడుకలకు అతిథులుగా నగర మేయర్ పొట్లూరి స్రవంతి , ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ నూతన సంవత్సరంలో మంచి వర్షాలు పడతాయని, పాడిపంటలతో గ్రామ సీమలు కళకళలాడాలని ఆకాంక్షించారు. అదే సమయంలో పారిశ్రామికంగా జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలన్నారు. అందరం కలిసి కష్టపడి పనిచేసి జిల్లా మరింత పురోభివృద్ధి సాధించేలా కృషి చేద్దామన్నారు. అనంతరం పంచాంగ పఠనం గావించిన శిరోమణి శర్మను, వేద ఆశీస్సులు అందించిన అర్చక స్వాములను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.జై కిసాన్ అకాడమీ కావలి వారిచే "ఓం నమః శివాయ" అంటూ చేసిన కూచిపూడి స్వాగత నృత్యం ఆహుతులను కట్టిపడేసింది.

**– ఆకట్టుకున్న కవి సమ్మేళనం...** ఉగాది పర్వదిన సందర్భంగా జిల్లాలోని 11 మంది ఔత్సాహక కవులు తమ కవితలతో ఆహుతులను అలరించారు. మొదటిగా సుభద్రా దేవి జగమంత కుటుంబం నాది అంటూ ఆధునిక టూల్స్ ను ఉగాదికి మేళవించి కవితను అందించారు. తర్వాత చెట్టును స్పర్శించు అంటూ పర్యావరణాన్ని కాపాడాలనే సదాశయంతో అన్నపూర్ణ కవితను అందించారు. సమాజ విలువలను కాపాడుకోవాలంటూ అవ్వారు శ్రీధర్ బాబు కవిత, నూతన సంవత్సర ఉగాది సందేశాన్ని చక్కగా నినదిస్తూ చేసిన పెంచల నరసింహం కవిత, ఆశావహ జీవితాన్ని ఆస్వాదించాలనే తపనతో ఉగాదికి ఆహ్వానమంటూ నరేంద్రబాబు కవిత, షడ్రుచుల ఉగాదిని వివరిస్తూ సాగిన తోట సులోచన కవిత, రైతన్నల సాగుబడిని ఉగాదికి మేళవిస్తూ సాగిన నరసింహమూర్తి కవిత, జనారణ్యంలో చెట్లకు ఉన్న ప్రాముఖ్యతను తెలుపుతూ సాగిన సుధీర్ కుమార్ కవిత, కవి హృదయాన్ని ద్రవించి కలాన్ని కదిలించేందుకు తోడ్పడే పండుగ ఉగాది అంటూ సాగిన అలెగ్జాండర్ కవిత, మాతృభాషను మరువరాదంటూ రత్న ప్రసాద్ అందించిన కవిత, ఉగాదికి తొలి స్వాగతం అంటూ చిట్టచివరగా అందించిన లక్ష్మి మైథిలి కవితలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**– అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..** మొదటగా అమ్మ మాటలోని కమ్మతనాన్ని వివరిస్తూ సాగిన ఏకసంధాహగ్రహి చిన్నారి రిషాంత్ సాయి పాడిన పాట అందరినీ ఆకట్టుకుంది. తదుపరి నటరాజ కళాక్షేత్రం వారి "పచ్చా పచ్చని చీరలో చైత్ర శుద్ధ పాడ్యమి" అంటూ చేసిన నృత్యం తిక్కన ప్రాంగణాన్ని హుషారెత్తిచ్చింది. తర్వాత వైష్ణవి గొంతు నుండి జాలువారిన "పచ్చని ఆమని చేలను పట్టుకోకగా చుట్టుకోనా" అంటూ సాగిన వసంతగేయం షడ్రుసోపేతంగా సాగింది. తదుపరి జయదేవ్ కల్చరల్ అకాడమీ, కావలి వారు" బ్రహ్మమొక్కటే పర బ్రహ్మమొక్కటే" అంటూ చేసిన నృత్యం ఆధ్యాత్మిక శోభను అందిస్తూ అందరినీ ఆనందతీరాలకు చేర్చింది. చివరగా కార్యక్రమం మొత్తాన్ని నడిపించిన ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు చేసిన దానవీరశూరకర్ణ చిత్రంలోని "ఏమంటివి ఏమంటివి" అంటూ చేసిన 5 నిముషాల నిడివి డైలాగ్ అందరినీ అలరించింది.

**– జిల్లా లోని వివిధ రంగాల నిష్ణాతులకు ఉగాది పురస్కారాలు అందజేత..** పౌరాణిక నాటక రంగం నుండి భద్రాచలం బాబు, కూచిపూడి నాట్య గురువు, ఎం.జమున,కీలుగుఱ్ఱం,బుట్టబొమ్మలు వెంకట రమణమ్మ, డప్పు కళాకారులు శీనయ్య, హరికథశ్యామలాదేవి,బుర్రకథ విశ్వనాథం, మిమిక్రీ శ్రీనివాస కుమార్,స్వచ్ఛందసంస్థ రసూల్, యాంకరింగ్ ఉమాకిరణ్ తదితరులకు కలెక్టర్ ఉగాది పురస్కారాలు అందజేశారు.మహిళా సంక్షేమ శాఖ వారు తయారు చేసిన ఉగాది పచ్చడి ఆహుతులందరికీ అందజేశారు. కవులకు, పురస్కార గ్రహీతలకు శాలువా, మెమెంటో, పుష్ప గుచ్ఛం, నగదు పురస్కారాలు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి జె .ఉదయ భాస్కర రావు, ఆర్డీఓ అనూష, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. సదారావు, జిల్లా టూరిజం అధికారి శివ నాగి రెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు
### వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు క్షేమాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ముస్లిం సోదర సోదరీ మణులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన నారాయణ



**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు నారాయణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని తెలిపారు. 17 లక్షల రూపాయలు చెక్కులను అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేత తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త-వైద్యం** పవిత్రతకు, త్యాగానికి మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లింలకు మంత్రి నారాయణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఆనందంగా పండుగ చేసుకోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ దైవ ప్రార్థనల్లో పాల్గొంటారన్నారు. ముస్లింల అత్యంత పవిత్రమైన గ్రంథంగా ఖురాన్ అవతరించిందన్నారు. రాష్ట్రం, నెల్లూరు జిల్లాలోని ముస్లింలకు మంత్రి నారాయణ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
### - మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త** రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ మీకెప్పుడూ శాంతి, శ్రేయస్సును కలిగించాలని, అల్లాహ్ ఆశీస్సులు మీపై మీ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, మీ కుటుంబం ఆరోగ్యంతో సిరి సంపదలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు



**వింజమూరు, మార్చి30, ప్రభాతవార్త** తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం సూర్యోదయానికి ముందే నిద్ర మేల్కొని తలంటూ స్నానాలు చేసి ఉగాది పచ్చడి తయారు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు. తదుపరి ఇష్ట దైవాలకు పూజలు చేసుకుని ఆలయాలకు వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉగాది పచ్చడి ఆరోగ్య రీత్యా సాంప్రదాయక పద్ధతులను తెలియజేస్తుంది. ఉగాది అనగా కలియుగ ఆరంభం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిదినాడు సృష్టి ప్రారంభమైందని అదే యుగ ఆరంభమన్నారు. క్రమంగా ఉగాది రూపాంతరం చెందిందని పలువురు తెలియజేస్తుంటారు. సోమకాసురుడు అనే రాక్షసుడు వేదాలను దొంగలించి శ్రీమహావిష్ణువు తన మత్స్య అవతారంగా ఆ వేదాలను రక్షించి బ్రహ్మకు అందజేస్తాడని ఆరాడే బ్రహ్మ సృష్టికి శ్రీకారం చెప్పాడని అదే యుగ ఆరంభమని ఆ ఉగాది ఏడు మనం పరమపవిత్రంగా జరుపుకుంటున్నామని పలువురు తెలియజేశారు. అందులో భాగంగానే స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వేద గాయత్రి ఆలయం శ్రీ విద్య పరమేశ్వరి ఆలయం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం తదితర ఆలయాలలో భక్తులు ఉదయాన్నే వెళ్లి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## మాజీ మంత్రి కాకాణికి పోలీసుల తాకీదు



**నెల్లూరు క్రైమ్, మార్చి 30, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు పోలీసులు ఆదివారం పోలీస్ విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు అందజేశారు. పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్ లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణానికి సంబంధించి తమ విచారణకు సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంలో హాజరు కావాలంటూ కాకానికి పొదలకూరు సిఐ శివరామకృష్ణారెడ్డి పేరిట ఈ నోటీసులను పొదలకూరు పోలీసులు నెల్లూరు నగరంలోని కాకాణి నివాసంలో అందజేశారు. ఈ నోటీసులు అందజేసే సమయంలో కాకాని నివాసం వద్ద పోలీసులు మోహరించారు. గత రెండు రోజులుగా మాజీ మంత్రిని అరెస్టు చేస్తారనే ఊహాగానాలు నగరంలో వ్యాపిస్తున్న తరుణంలో ఈ నోటీసుల అంశం చర్చనీయాంశమైంది.

## రంగనాధస్వామిని దర్శించుకున్న నారాయణ దంపతులు



**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త-వైద్యం** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ రమాదేవి దంపతులు ఆదివారం శ్రీ తల్పగిరి రంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కమిటీ నిర్వాహకులు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో వేదమంత్రాలు మంగళవాయిద్యాలు నడుమ మంత్రి నారాయణ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చక స్వాములు తీర్థప్రసాద వినియోగాలు అందజేసి మంత్రి నారాయణ దంపతులకు పేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆలయ పూజారులు భక్తుల విన్నపం మేరకు రంగనాయక స్వామి పెన్నగాట్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా ఘాట్‌ను విస్తరించాలని కోరడం జరిగిందన్నారు. దేవాలయాల పరిరక్షణ ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిందని, రివర్స్ టెండరింగ్ పేరుతో ఆలయాల ప్రతిష్ఠలను పూర్తిగా దెబ్బతీసిందన్నారు. అభివృద్ధితో ముందుకు సాగకుండా వెనక్కి పరుగులు పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాల్లో భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తున్నామని, రంగనాథస్వామి ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు పిలిచి నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రతిష్టాత్మక కళారత్న హంస అవార్డును అందుకున్న మాధవరావు



**కావలి, మార్చి30 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా కావలికి చెందిన ఇండస్ట్రియల్ మెజీషియన్ వేమనపాటి మాధవరావుకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కళారత్న హంస అవార్డును అందచేసి సత్కరించారు. ఆదివారం ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్‌ల చేతులమీదుగా మాధవరావు ఈ అవార్డును అందుకున్నారు. దీంతో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాల్లో వైభవంగా ఉగాది శోభ
### శ్రవనానంద కరంగా పంచాంగ పఠనం





**నెల్లూరు, మార్చి 30 ప్రభాతవార్త విద్య :** నగరంలో ఆలయాల్లో వైభవంగా ఉగాది ఉత్సవాలను నిర్వహించారు.. నగరంలోని స్థానిక రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, ఇరుకలల పరమేశ్వరాయి అమ్మవారి ఆలయం, స్టోన్ హౌస్ పేటలోని శ్రీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, మూలపేట శివాలయం, తల్పగిరి రంగనాధుని ఆలయాల్లో ఉదయం నుండే స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయంత్రం పంచాంగ శ్రావనాన్ని గవించారు.. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని తరించారు. ఉగాది సందర్భగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి సారె ను సమర్పించారు. అమ్మవారికి పూలంగి సేవ అలంకారం గవించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ ్మ కామాక్షి రైస్ ఇండస్ట్రీస్ అధినేత మునగ వెంకటేశ్వర్లు, వెంకట లక్ష్మి ్మ దాపతులతోపాటు వెంకట సాయి చైతన్య, లక్ష్మి ్మ దివ్య లు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం శ్రీరామనవమి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు గుండ్లపల్లి అరవింద్ కుమారు, సుచిత లు ఉభయకర్తలుగా వ్యవహారించారు. అలాగే శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలకవర్గం, శ్రీ మురళీ కృష్ణ భక్త బృందం ఆధ్వర్యములో లక్ష తులసి పూజ నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమములో పూజకి 108మంది దంపతులు పూజలో పాలుగొన్నారు. అనంతరం తిరుపావడ స్వామి వారికి సమర్పించడం జరిగింది. సాయంత్రం చీతిరాల పద్మావతి వారి భక్త బృందము చే కోలాటని నిర్వహించడం జరిగింది. ఒరుమ రాజ శంకరస్వామి ఆధ్వర్యములో పంచాంగ శ్రవణం జరిగింది.ఆలయ ఛైర్మన్ కోటా గురు బ్రహ్మం, కార్య నిర్వాహక అద్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ ఆర్య వైశ్య మహా సభ ప్రదాన కార్యదర్శి శేగు షణ్ముఖరావు ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో సెక్రటరీ నిచ్చిన మెట్ల చిరంజీవి,కోశాధికారి ఒమ్మిన జనార్ధన్, కార్య వర్గ సభ్యులు అశోక్,సత్యం,కిషోర్,బ్రహ్మయ్య,మురళి,హజరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన నెలవంక..
## నేడే ఈద్ ఉల్ ఫిత ఆర్..



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త** నెల రోజులు కటోర ఉపవాస దీక్ష అనంతరం నేడు ఈద్ ఉల్‌ఫిత ఆర్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులు ఆకాశంలో నెలవంక కనబడడంతో ఈద్ సంబరాలు జరుపుకుంటున్నారు.

## పీ-4 సదస్సుకు కోవూరు నుంచి బస్సు



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** అమరావతిలో ఆదివారం నిర్వహించనున్న పీ-4 సదస్సుకు కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పీ-4కు అర్హత కలిగిన వారిని గుర్తించి 50 మందిని బస్సులో పంపడం జరిగిందని, ఎంపీడీవోలు శ్రీహరిరెడ్డి, శ్రీహరిలు తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుంచి ఆదివారం అమరావతికి బస్సు బయలుదేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం పీ-4 సర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో 20 శాతం పీ-4కు అర్హత కలిగిన వారిని వివిధ కేటగిరీల్లో గుర్తించి వారిని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పీ-4కు అర్హత కలిగిన మహిళలు, వృద్ధులు, రైతులు, విద్యార్థులను గుర్తించి పంపడం జరిగిందన్నారు.

## రామిరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని గ్రామదేవత చింతాలమ్మ దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలయంలో పడుగుపాడు గ్రామానికి చెందిన రామిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, రామిరెడ్డి కృష్ణారెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయిసేవా ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి షిరిడీ సాయిబాబా మందిరం ప్రాంతంలో పచ్చిపాల శంకర్‌రెడ్డి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా ఆదివారం మజ్జిగ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షిరిడీ సాయి ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సాయిబాబా మందిరం చైర్మన్ పచ్చిపాల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని దివంగత పచ్చిపాల విజయలక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి సహకారంతో ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, శ్రీనివాసులురెడ్డి, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, పచ్చిపాల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆకట్టుకున్న నృత్యాలు



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినం సందర్భంగా చిన్నారులు చేపట్టిన పలు నృత్య రూపకాలు భక్తులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ చిన్నారులు పాటలకు లయబద్ధంగా వేసిన నృత్య రూపకాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. తోట నందకిషోర్ నృత్య కళాకారుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ చిన్నారుల నృత్యాలు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరి మనస్సులను ఆకట్టుకున్నాయి.

## వైస్ ఎంపీపీని సన్మానించిన గుమ్మలదిబ్బ వైసీపీ నేతలు



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, సీనియర్ వైసీపీ నాయకులు శివుని నరసింహులురెడ్డి ఇటీవల కోవూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా కోవూరు మండలం గుమ్మలదిబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆయనను స్వగృహంలో కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జి. కమలాకర్, వై. ఆదిశేషయ్య, సుబ్రహ్మణ్యం, వై. సుధా, గాది రాంబాబు, కె. కార్తీక్‌లు ఉన్నారు.

## అల్లూరులో చలివేంద్రం ఏర్పాటు



**అల్లూరు,మార్చి 30 ప్రభాతవార్త:** అల్లూరు రాజుల వీధిలో ఉగాది సందర్భంగా ఆదివారం లిటిల్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు గత రెండు సంవత్సరాల నుండి వేసవిలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని మొదటి రోజు చల్లని మజ్జిగా కుండలో చల్లని నీరును పాదచారులకు అందజేస్తున్నామని లిటిల్ గణేష్ యూత్ సభ్యులు తుమ్మల మధు తెలియజేశారు

## ఉగాది సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం పలు ప్రాంతాల్లో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ దేవస్థానాల్లో ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాలను విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. స్థానిక గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను



చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ దేవత నాగారపమ్మ దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కోనేటి కయ్యలులోని పోలేరమ్మ దేవాలయంలో ఈ పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**– ఆకట్టుకున్న నాదస్వర కచేరి**

నాగవరపమ్మ దేవస్థానంలో ఉగాది పర్వదినం సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నాదస్వర కచ్చేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుత్వికులు నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శాంతినగర్‌కు చెందిన సత్యనారాయణరెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

## కలువాయిలో భగరవద్గీత శ్లోక కంఠస్ద పోటీలు



**కలువాయి మార్చి 30 ప్రభాతవార్త :** కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి,సమరసత సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల స్దాయిలో విద్యార్దులకు భగవద్గీత శ్లోక కంఠస్ద పోటీలు నిర్వహించారు. స్దానిక శ్రీ శివసాయి కళాశాల నందు కార్యక్రమం నిర్వహించగా ఐదు విభాగాలుగా నిర్వహించిన ఈకార్యక్రమంలో 155 మంది విద్యార్దులు పాల్గోన్నారు. ప్రతి విభాగంలో మొదటి ఐదు స్దానాలలో తీసిన విద్యార్దులకు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ప్రతి ఏడాది ఉగాది నాడు మండల స్దాయిలో భగవద్గీత శ్లోక కంఠస్ద పోటీలను సమితి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ శేషగిరిరావు, విశ్రాంత ఎంఇఒ బాలకృష్ణారెడ్డి, సంస్కృత ఉపాధ్యాయులు నరసింహరావు, ఎస్ఎస్ఎఫ్ సభ్యులు రాఘవరెడ్డి, వాసవీక్లబ్ సభ్యులు, విద్యార్దుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,సమితి సభ్యులు ఎస్ఎస్ఎఫ్ సభ్యులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అజీజ్



**నెల్లూరు, మార్చి30, ప్రభాతవార్త-వైద్యం :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ముస్లిం సోదర సోదరీమణులకు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అని అన్నారు. మత సామరస్యానికి, పరస్పర సదవగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెల రోజులు కఠోరవ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు రంజాన్ అన్నారు. ఈ మాసం వాతావరనం అంతా పుణ్య కార్యం, దైవభీతి అనే సుగుణాలతో నిండిందన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తూ బీద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతో కొంత దాన ధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు.

## ఉగాది వేడుకల్లో విష్ణువర్ధన్ రెడ్డి



**అల్లూరు,మార్చి 30 ప్రభాతవార్త:** అల్లూరు గీతా ఆశ్రమంలో తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణంలో ఆదివారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆయన వెంట వారి అనుచరులు పాల్గొన్నారు ఆశ్రమంలో శ్రీకృష్ణ పరమాత్మని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం లోని ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు .

## రంజాన్ సందర్బగా వస్త్రదానం



**నెల్లూరు , మర్చి 30 ప్రభాతవార్త విద్య :** ముస్లింలకి పవిత్ర మైన మాసం రంజాన్ ని పురస్కరించుకొని సీనియర్ జర్నలిస్ట్ అల్లూరు రహీం ఆధ్వర్యంలో నగంలోని స్థానిక పొదలకూరు రోడ్డు నేతాజీ జగలోని పేదలకు వస్తదానం చేసారు. ఈ సందర్బంగా రహీం మాట్లాడుతూ ముస్లిం ల పవిత్ర గ్రంథం ఖురాన్ లో చెప్పినట్లుగా జకాత్ లో భాగంగా వస్త్రధానం చేయటం జరిగిందన్నారు.. గత 12 సంవత్సరాలుగ తాము సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునమ్మన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలని నిర్వహించ˝నున్న మ్మన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గౌసియా, ఆశిక్, సుమియా, అర్షన్, కాంగ్రెస్ నాయకులు బాలసు ధాకర్, షేక్ అలా ఉదీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



**నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** ముస్లిం సోదర సోదరీమణులకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పవిత్ర రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు ఈద్‌ముబారక్ రంజాన్ శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని మాజీ ఎంపీ ఆదాల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉగాది సంబరాలలో ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సతీష్‌రెడ్డి



**నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త-వైద్యం :** భారతీయ సనాతన సంస్కృతి సంప్రదాయాలు భావి తరాలకు చేరవేస్తూ తెలుగు సంవత్సరాది వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి, నెల్లూరు నగరంలోని శివాజీ సెంటర్లో విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించిన తెలుగు సంవత్సరాది వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శివాజి సెంటర్ పేరును సార్ధకం చేస్తూ నెల్లూరు శివాజి సెంటర్లో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజి మహారాజ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి మాట్డాఉతూ భారత దేశ సార్వభౌధికార పరిరక్షకులైన శివాజి మహారాజ్ విగ్రహాన్ని నెల్లూరులో ఏర్పాటు చేయడం అబినందనీయమన్నారు. నెల్లూరులో శివాజి విగ్రహ ప్రతిష్ఠకు కృషి చేసిన మరాఠా సంఘ ప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శివాజి సెంటర్ ఆర్గనైజర్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం లాంటి ధార్మిక ప్రవచనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి స్థానిక విఘ్నేశ్వర ఆలయాన్ని సందర్శించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఉగాది సందర్భంగా శివాజి సెంటర్లో మిత్రులను ఆప్యాయంగా పేరు పేరునా పలకరిస్తూ గత మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డితో పాటు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## దైవజనులు ప్రవీణ్ పగడాల హత్యను నిరసిస్తూ మానవహారం



**ఉలవపాడు, మార్చి30, ప్రభాత వార్త :** దైవజనులు ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి పట్ల ఉలవ పాడు మండల పాస్టర్స్ అసోసి యేషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఉలవ పాడు ఆర్టీసీ సెటర్ నుండి ఎస్‌బీఐ బ్యాంకు వరకు శాంతి ర్యాలీ నిర్వ హించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రగడాల ప్రవీణ్ హత్యను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జే.జోషప్ కుమార్, మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.రత్నకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.కమలాకర్, సెక్రటరీ జే.చిన్నబాబు, జాయింట్ సెక్రటరీ ఆర్.బ్రహ్మయ్య, ట్రెజరర్ బి.మోజెస్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ కే.ఆనంద్ కుమార్, జి.ఇజ్రాయేల్ పాల్గొన్నారు. ప్రవీణ్ పగడాల మృతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టారు. మండలంలోని అన్ని సంఘాల పాస్టర్లు, విశ్వాసులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఉలవపాడు బీటీపీ నాయకులు కూడా వారికి మద్దతు తెలిపారు. బీటీపీ నాయకులు శ్రీనివాసు, కావలి ఎంఈఓ గోవిందు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించి, నిందితులను పట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కావలి పట్టణంలో రంజాన్ నమాజు వేళలు



**కావలిరూరల్, మార్చి30 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ పండుగ సోమవారం అయినందున కావలి పట్టణంలోని పలు మసీదులు, ఈద్గాలలో రంజాన్ నమాజు వేళలను ఈ విధంగా నిర్ణయించడం జరిగిందని వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటి సేవాసంస్థ అద్యక్షులు మొగల్‌సలీమ్‌బేగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. కావలి పట్టణంలోని అహ్లేహదీస్ జమాత్ వారు మహేంద్ర లేఅవుట్‌నందు ఉదయం 6 గంటల 45 నిముషాలకు, వైకుంఠపురం మదీనా మసీదు నందు ఉదయం 7 గంటల 30 నిముషాలకు, కసాయివీధిలోని అక్సా మసీదులో 7 గంటల 30 నిముషాలకు, రైల్వేరోడ్డులోని జామియా మసీదులో 8 గంటలకు, కచ్చేరిమిట్టలోని నూర్ మసీదులో 8 గంటలకు, బుడమగుంట గేటువద్దగల మహమ్మదీయ మసీదులో ఉదయం 8 గంటల 15 నిముషాలకు, గోరింకపాలెం ఉమర్ మసీదులో ఉదయం 8 గంటల 45 నిముషాలకు, తుఫాన్‌నగర్‌లోని ఈద్గాహ్ మైదానంలో ఉదయం 9 గంటలకు, ఉత్తరంపేట జండాచెట్టు వద్దగల అహ్లెసున్నత్ జమాత్ మసీదులో 9 గంటల 30 నిముషాలకు బయాన్, 10 గంటల 15 నిముషాలకు రంజాన్ నమాజులు నిర్వహించనున్నట్లు ఆయా మసీదు బాధ్యులు తెలియచేశారని తెలిపారు. ముస్లిం సోదరులందరూ తమ బంధుమిత్రులకు ఈ నమాజు వేళల సమాచారాన్ని తెలియచేసి ముస్లిం సోదరులు తమకు సమీపంలో ఉన్న మసీదుల్లో పండుగ నమాజును చదివి అల్లా కృపకు పాత్రులు కాగలరని తెలియచేయడం జరిగింది.

## ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో వాలిడిక్టరీ కార్యక్రమం




**ముత్తుకూరు, మార్చి 30, ప్రభాతవార్త :** మండలంలోని మల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మత్స్య కళాశాల ముత్తుకూరు అసోసియేట్ డీన్ డా. ఎ. బాలసుబ్రమణియన్ పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డా. కె. త్రివేణి, ఆర్. శ్రీ విద్య ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి నీరు వృధా చేయకూడదని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. ఎ. బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులలో ఉన్నా ఎదుటి మనిషికి సహాయపడాలని తెలిపారు. డా. కె. ధనపాల్ సిహెచ్ సూత్రం అనగా హ్యాపినెస్, హెల్త్, హెల్పుఫుల్‌నెస్ జీవితంలో ముఖ్యమని తెలిపారు. ఈ వారం రోజుల అనుభవం భవిష్యత్తులో ఎంతో తోడవుతుందని డా. ఆర్‌ఆర్ అనుపమ తెలిపారు. మల్లూరు ప్రాథమిక పాఠశాల పిల్లలకు నిర్వహించిన క్రీడా పోటీలలో మొదటి స్థానం, రెండవ, మూడవ స్థానం గెలుచుకున్న వారికి బహుమతులు అందజేశారు. ఎన్‌ఎస్‌ఎస్ వారం రోజుల కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు సర్టిఫికేట్లు అందజేశారు.

## రేపు మండల సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**కొడవలూరు, విడవలూరు, మార్చి 30, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంఎన్‌ఆర్ జి ఈ ఎస్ ద్వారా జరిగిన పనులు వాటికి సంబంధించి మంగళవారం సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల గురించి సామాజిక తనిఖీ బృందాలు, డిఆర్పీలు బహిరంగంగా వెల్లడించడం జరుగుతుందని తెలియజేశారు.

## భాషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**విడవలూరు, మార్చి 30, ప్రభాతవార్త:** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో వెలసి ఉన్న పోలేరమ్మ తల్లికి ఉగాది సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పూల అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశీస్సులతో భాషా ఫౌండేషన్ చైర్మన్ వనమాల జనార్దన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మూడేళ్ల నుండి అమ్మవారి ఆలయంలో భక్త భజన మండలి వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమైన విషయమని గురుస్వామి వావిళ్ళ నాగురయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమంలో జనతా ఫౌండేషన్ సంబరాలు



**కొడవలూరు,విడవలూరు, మార్చి 30, ప్రభాతవార్త:** జనతా ఫౌండేషన్ జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా గ్రామాలను గుర్తించి ప్రజలకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నది జనతా ఫౌండేషన్, కొడవలూరు మండలంలోని తపాతోపు గ్రామంలో ఉన్న విశ్వ జననీ బాలల ఆశ్రమం ఉగాది సందర్భంగా జనతా పౌండేషన్ వ్యవస్థాపకులు దాసరి ప్రసాద్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ఉగాది సంబరాలు జరుపుకున్నారు.

## ఏళ్ల తరబడి అంతర్గతంగా యల్లాయపాలెం రోడ్డు
## ఎంతోమంది రాజకీయ ప్రముఖుల జన్మించిన గ్రామం



**కొడవలూరు, విడవలూరు, మార్చి 30, ప్రభాతవార్త:** జిల్లా రాజకీయ నేతలు జన్మించిన గ్రామం యల్లయపాలెం, ఇక్కడ ఎంతోమంది రాజకీయంగా ఎదిగి ఎంపీ,మంత్రి పదవులు పొంది పరిపాలన చేశారు. అంతేకాకుండా అప్పటి ముఖ్యమంత్రి కూడా యల్లయపాలెం గ్రామానికి అల్లుడు, ఇంతటి రాజకీయ పేరు పొందిన గ్రామానికి సరైన అభివృద్ధి సంక్షేమ వసతులు కొరతగా ఏర్పడింది. ఈ గ్రామంలో ఉన్న రోడ్డు మార్గం అంతర్గతంగా తయారై దర్శనమిస్తుంది. దాసరిపాలెం నుండి యల్లాయపాలెంకు వెళ్లాలంటే రోడ్డు మార్గం ఏళ్ల తరబడి గుంతలుగా ఏర్పడి వాహనదారులకు,ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులకు అగచాట్లు తప్పడం లేదని స్థానిక ప్రజలు వాపోయారు. రాజకీయ నేతలు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తారే తప్ప ప్రజల పడే సమస్యలను పరిష్కరించేవారు ఇప్పుడు ఎవరు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన చెందారు.ఈ గ్రామానికి వివిధ కార్యక్రమాలకు పరిపాలకులు వారితో జిల్లా,మండల అధికారులు కూడా వస్తుంటారే తప్ప ప్రజలకు ఉపయోగపడే సమస్యను పట్టించుకునే అధికారి లేరని ఆరోపించారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అంతర్గతంగా ఉన్న రోడ్డుకు కనీసం మరమ్మతులైన చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాలలో ప్లెక్సీల వివాదం




**తోటపల్లిగూడూరు, మార్చి30, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలోని కోడూరు గ్రామంలో ప్లెక్సీల వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఇటీవల సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కోడూరు గ్రామంలో కొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రమోహన్‌రెడ్డికి ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే కొంత మంది అదే గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తింపబడిన నాయకులు, కార్యకర్తలు ఈ ప్లెక్సీలను చించివేసి గ్రామంలో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్లెక్సీలు కట్టిన గోళ్ళ చెన్నకేశవులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం పలు రకాలుగా దారి తీసి గ్రామ రాజకీయాలకు నాంది పలికే విధంగా ఉందని దీనిపై అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టి సారించి గ్రామం కోసం పని చేసే విధంగా కృషి చేయాలని చెన్నకేశవులు కోరుకుంటున్నారు. అయితే ఈ ప్లెక్సీల వివాదం ఇంతటితో సమసిపోకుండా గ్రామంలో గ్రూపులు ఏర్పాటు చేసే విధంగా కొంత మంది ప్రయత్నాలు సాగిస్తున్నారని ఇది మంచి పద్దతి కాదని ఈ దినం 30వ తేదీ ఆయన ఆయనతో పాటు కొంత మంది స్థానికులు కలిసి తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చి ప్లెక్సీలు కత్తిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకునేందుకు కృషి చేసి వారిని కఠినంగా శిక్షించి గ్రామంలో ఎలాంటి సమాచారం రాకపోవడంతో అనుమానితుడిగా ఉన్న వ్యక్తిని పోలీసులు పంపివేశారని చెన్నకేశవులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గతంలో కోడూరు పంచాయతీలో శివరాత్రి సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్‌కు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్వాగత ప్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ప్లెక్సీలు కూడా ఇలాగే బ్లేడులతో కోసేసి వివాదం సృష్టించేందుకు కొంత మంది ఆకతాయిలు ప్రయత్నం చేశారు. అలాగే చంద్రమోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను 29వ తేదీ రాత్రి దుర్మార్గంగా బ్లేడులతో కోయడంతో గ్రామంలో పెద్ద గొడవలు జరిగే ప్రమాదం ఉందని అందుకు ముందు జాగ్రత్తగా పోలీసులకు సమాచారం ఇచ్చామని, ఈ ప్లెక్సీలు వివాదం వల్ల గ్రామంలో గ్రూపు రాజకీయాలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు పోలీసు వారు తగు చర్యలు తీసుకొని ఈ ప్లెక్సీలు ఇవ్వాలని నివారించేందుకు కృషి చేసి గ్రామ అభివృద్ధికి మాకు సహాయ సహకారాలు అందించాలని గ్రామ నాయకులైన చెన్నకేశవులు అలాగే కావలి సురేష్ తేలిమేటి ఉదయ్ కుమార్ మీరందరూ కలిసి పోలీసులను ఆశ్రయించి గ్రామంలో ఎలాంటి వివాదాలు జరగకుండా చూడాలని కోరుకుంటున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపం



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న ప్రధాన చర్చిలో ఆదివారం పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి రెండు నిమిషాలు పాటు ప్రత్యేక ప్రార్థనలతో మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాస్టర్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతి ఈ సందర్భంగాపాస్టర్ డి. రాజేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దివ్య రాజేష్, సంఘ సభ్యులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన 'ఏలూరు'



**అనుమసముద్రంపేట,మార్చి30,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం కావలి యడవల్లి గ్రామంలోని ముస్లిం సోదరులకు గ్రామ టిడిపి నాయకులు , జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరు మాల్యాద్రి నాయుడు రంజాన్‌తోఫాను అందజేశారు. నెల రోజుల నుండి ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉంటూ రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులు పండుగను బాగా జరుపుకోవాలని ఉద్దేశంతో గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**ఉలవపాడు, మార్చి30, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఇళ్లల్లో మామిడి తోరణాలు కట్టుకొని ఉగాది పచ్చడి, పిండి వంటలు చేసి స్వామి, అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి ఆయా దేవాలయాలలో స్వామి, అమ్మవార్లకు టెంకాయలు, నైవేద్యాలు సమర్పించారు. క్రోధి నామ సంవత్సరం ఉగాది సందర్భంగా వేద పండితులు పంచాంగాన్ని చదివి వినిపించారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ఉగాది వేడుకలు



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ఉగాది పండుగ పురస్కరించుకొని కరస్పాండెంట్ నేల నూతల శ్రీదర్ నేతృత్వంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొడ్ల కోదండరామిరెడ్డి,ఉపాధ్యాయులు వెంకటరమణయ్య, నాగభూషణ్ వ్యవహారించారు.ఉపాధ్యాయులు, విద్యార్దులు సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమానికి విచ్చేసి అలరించారు. ఆగకుండా 30 పద్యాలను ఆలపించిన విద్యార్దులను దొడ్ల కోదండరామిరెడ్డి అభినందించి నగదును బహుకరించారు. అనంతరం పాఠశాల 35 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా బ్రోచర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు శ్రీ విశ్వావసునామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. మార్పు అనేది విద్యార్ది దశ నుండే ప్రారంభం కావాలని అన్నారు. విద్యార్దులు చెడుదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాద్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులుపైన ఉందని అన్నారు. విద్యార్దులకు చిన్న వయసు నుండే నీతి పద్యాలు చెప్పాలనే సంకల్పంతో తమ పాఠశాల నుండి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రటరీగా కర్తం శ్రీనివాసరెడ్డి



**వింజమూరు, మార్చి30, ప్రభాతవార్త :** రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రటరీ నియమితులైన కొండాపురం వైసీపీ సీనియర్ నాయకులు కర్తం శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఉదయగిరి ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవికి నాకు రావడానికి సహకరించినందుకు రాజగోపాల్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కలిగిరి వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాదిరోజున దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**కావలి, మార్చి30 ప్రభాతవార్త :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేకపూజలు చేశారు. కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయంలో భక్తులు ఎక్కువగా పాల్గొని స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్‌గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## కండలేరులో48.794 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),మార్చి30ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో ఆది వారం ఉదయం 6 గంటలకు 48.794 టీయ ంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయ ంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయి స్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1410 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతు న్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## పి.4 పథకం ప్రారంబానికి బయలు దేరిన బస్సు



**రాపూరు,మార్చి30ప్రభాతవార్త :** రాష్టంలోని అట్టడుగు వర్గాల వారికి చేయుత నిచ్చేందుకు రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి. 4 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి
ఆదివారం రాపూరు మండలం నుండి పలువురు ప్రజలు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో బాగంగా సమాజంలోని ధనిక,పేద వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ పథకం లక్ష్యం కాగా తొలివిడతలో 20 లక్షల నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడమై లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం,ఈ పథకాన్ని ఉగాది రోజు ముఖ్యమంత్రి ప్రారంబిస్తుండటంతో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాలతో రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని రాపూరు మండలంలోని వివిద గ్రామాలకు చెందిన పేదలను ఈ కార్యక్రమానికి బస్సు ద్వారా విజయవాడకు పంపారు. మండల కార్యలయం సీనియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్ జెండా ఊపి బస్సును విజయవాడకు పంపారు.

## వెంగారెడ్డిపాళెం సోషల్ ఆడిట్ గ్రామసభ



**సంగం మార్చి 30 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అద్యక్షతన 2024-25 సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌పిలు కె.రమణయ్య,సీనియర్ విఎస్ఎ ఎల్.వెంకటరామయ్య లు ఈ సభలో మాట్లాడుతు గ్రామంలో మొత్తం 66 పనులు గుర్తించారు. దానికి వేతనాల రూపంలో 23 లక్షల 68 వేల 482 రూపాయాలు వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. మెటిరియల్ 2 లక్షల 32 వేల 940 రూపాయాలు చెల్లించినట్లు తెలిపారు.ఈ సంవత్సరంలో మొత్తం 26 లక్షల ఒక్క వెయ్యి 422 రూపాయాలు గ్రామంలో పని జరిగినట్లు తెలిపారు. ఫీడర్ చానల్ కింద 16 పనులు జరిగాయానికి దానికి కింద వేతనలు 16 లక్షలా 4 వేల 525 రూపాయాలు, బాక్ల ప్లాంటేషన్ కింద ఒక్క పని జరిగింది.దానికి వేతనాలు 14 వేల 322 రూపాయాలు,సామాగ్రి కింద 13 వేల 863 రూపాయాలు చెల్లించడం జరిగింది.హార్టి కల్చర్ కింద 2 పనులు జరిగాయి దానికి వేతనాల కింద 26 వేల 178 ,సామాగ్రి కింద 20 వేల 151 రూపాయాలు చెల్లించడం జరిగింది. రూరల్ హౌసింగ్ కింద 46 పనులు జరిగితే 7 లక్షలా 23 వేల 457 రూపాయాలు వేతనాలు చెల్లించారు.వర్మికంపోస్టు (ఎస్‌డబ్ల్యూపిసి) కింద లక్షా 98 వేల 926 రూపాయాలు చెల్లించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇసి సురేష్,రవి ,టిఎలు వికృష్ణారావు,ఎప్ఐ తురకా నరేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీ కన్నుల పండుగా ఉగాది వేడుకలు



**నెల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుజబుజ నెల్లూరు లోని ఆర్టీసీ కాలనీవాసులు అందరూ కలిసి సంప్రదాయ వస్త్రధారణతో విశ్వావసునామ సంవత్సర ఉగాది ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగినది. ఇందులో భాగంగా చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉగాది నుండి మొదలయ్యే ఉగాది క్యాలెండర్ ను "ఆర్టీసీ కాలనీ ఐక్యవేదిక" ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ ఉత్సవంలో ఉగాది విశిష్టతను గురించి, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి సెక్రటరీ, గుంటి కృష్ణ కిషోర్ వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఈశ్వరన్, గుంటి కృష్ణ కిషోర్, గుంటి నాగేశ్వరరావు, గోగిరెడ్డి మురళి, తీ.శేషు, తాళ్లపల్లి చెన్నకేశవ, పాలకొలను సుబ్బారెడ్డి, సుభాష్ చంద్ర, శ్రీలక్ష్మి, లక్ష్మిప్రియ, డింకు కమలేంద్ర మొదలైన వారు పాల్గొన్నారు.

## శ్రీ గంగాభవాని అమ్మవారి జలాభిషేకంలో ఎమ్మెల్యే
## 1500 మంది ముత్తయిదువులు జలం బిందెలతో ఊరేగింపు



**కావలి, మార్చి30 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో లతాథియేటర్ ఎదురుగా వేంచేసిఉన్న శ్రీ గంగాభవాని తిరునాళ్లు, గ్రామోత్సవం ఆదివారం ఉగాదిరోజున అంగరంగవైభవంగా జరిగింది. ఈ అమ్మవారి జలాభిషేక మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది ముత్తయిదువులు జలంనింపిన బిందెలతో ఊరేగింపుగా సాగారు. కావలి శివాలయంలో ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పోలేరమ్మతల్లి, గంగమ్మతల్లి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కావలి శివాలయంనుంచి లతాథియేటర్ ఎదురుగాఉన్న గంగమ్మ ఆలయంవరకు పెద్దఊరేగింపు సాగింది. ఈ ఊరేగింపు కావలి శివాలయం నుంచి పాదయాత్రగా ఎమ్మెల్యే దగుమాటి, భారీగా మహిళలు, యాదవకులస్తులు, పట్టణ ప్రముఖులు, టిడిపి నేతలు, కార్యకర్తలు, తదితరులు గంగమ్మ ఆలయానికి తరలివెళ్లారు. గంగమ్మ తల్లికి



జలాభిషేకం చేశారు. ఈ ఊరేగింపులో బొల్లావులు, వీరతాళ్లు, నెమలిఆటలు, కీలుగుర్రాలు, కొత్తగూడెం సాయినాథ్ డ్రమ్స్ పార్టీ, డప్పుట్రూప్, టాల్‌మెన్ ప్రదర్శన, గంగమ్మతల్లి, భద్రకాళి, రాక్షసుడు వేషధారణ ప్రదర్శనలు జరిగాయి. గంగమ్మతల్లి ఆలయంలో ఉదయంనుంచి రాత్రివరకు అభిషేకం, పూలంగిసేవ, పూజాకార్యక్రమాలు, ప్రసాదవినియోగం, పాటకచ్చేరి, అమ్మవారి గ్రామోత్సవం కార్యక్రమాలు జరిగాయి. మద్యాహ్నం భారీఅన్నదానం జరిగింది. ఆలయంవద్ద అమ్మవారి విద్యుత్ కటౌట్లు అందరిని ఎంతగానో ఆకర్షించాయి. ఊరేగింపులో పాల్గొన్న మహిళలందరికి ఎమ్మెల్యే దగుమాటి చేతులెత్తి నమస్కరిస్తూ అందరిని పలుకరించారు.

## బుచ్చిలో ఆర్ఎస్ఎస్ పదసంచలనం
## ఘన స్వాగతం పలికిన పురప్రజలు



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి ఈ ఉగాదికి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సాయింత్రం బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో ఆర్ఎస్ఎస్ రూట్‌మార్చ్ నిర్వహించారు. శ్రీవివేకానంద స్కూల్ వద్ద ప్రారంభం అయిన రూట్‌మార్చ్ బైపాస్‌రోడ్డు మీదుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహం మీదుగా ,చెన్నూరురోడ్డు నుండి మమతా హాస్పటల్ వీధిలో శ్రీ వివేకానంద స్కూల్ వద్దకు చేరుకుంది. విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముఖ్ వేములపాటి రవి మాట్లాడుతు డాక్టర్‌జి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో పద సంచలన జరిగిందన్నారు. డాక్టర్‌జి 1925 సంవత్సరంలో ఏ ఆశయాల కోసం అయితే ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారో అవి ఇప్పుడు అమలు అవుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఖండ సంఘచాలక్ కేతిరాజు కేశవరావు, విభాగ్ సంపర్క్ ప్రముఖ్ బాలు సుబ్బారావు, జిల్లా కార్యవాహ్ ఈగ లక్ష్మయ్య, ఖండ్ కార్యవాహ్ వెంకటనాద్ మరియు స్వయం సేవక్‌లు ,హిందూ బంధువులు పాల్గోన్నారు. పదసంచలనం చేసే సమయంలో ప్రజలు పూలవర్షంతో స్వయం సేవకులకు స్వాగతం పలికారు.



## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి
## సన్నిధిలో అర్చకులకు ఉగాది పురస్కారాలు



**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త :** శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో భక్తులకు ఉగాది ప్రసాదం పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాలతో డి గోపాలకృష్ణయ్య వేదపండిట్ ముదివర్తి హరనాధ్‌కుమార్ అర్చకశ్రీ శ్రీశైలం సతీష్‌కుమార్,అంకారం అర్చక వారికి విధి నిర్వహణలో వారు చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఆలయ ప్రాంగణంలో దేవస్దాన కమీషనర్ శ్రీనివాసులురెడ్డి ఉగాది పురస్కారాలు అందజేశారు. అనంతరం గొల్లనపల్లి శ్రీదర్‌శర్మ గోల్లనపల్లి శ్రీదర్ శర్మ ,గోల్లనపల్లి ప్రభాకర్‌శాస్త్రి పంచాంగశ్రవణం నిర్వహించారు. అనంతరం కోలాటం. నృత్య ప్రదర్శన కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులకు పాల్గోన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త : ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్.. సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్. ఈ రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ..ఆధ్యాతిక్మ చింతనతో , దానధర్మాలు.. చేస్తుండడం ద్వారా సహాయ.. క్షమాగుణాలు అలవరుతాయి. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు చేపట్టే కార్యక్రమాలు యావత్ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తాయి. నెలవంక దర్శనమి యడంతో.. రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోండి - మాజీ ఎమ్మెల్యే

**ఆత్మకూరు,మార్చి30,ప్రభాతవార్త:** నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించే రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 30రోజులు ఎంతో నిష్టతో , భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు చేసిన ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా జరుపుకునే రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలన్నారు. పండుగను పురస్కరించుకొని వారికి ఆయురారోగ్యాలు , అష్టైశ్వర్యాలు కలిగేలా చూడాలని అల్లాహ్ ప్రార్థిస్తున్నట్లు ఆయన కోరారు.

## పినాకిని ఆశ్రమంలో మన్‌కిబాత్ కార్యక్రమం




**ఇందుకూరుపేట,మార్చి 30, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసరెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు కందికట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్‌కీబాత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఇందుకూరుపేట మండల బీజేపీ నాయకుడు కైలాసం శ్రీనివాసరెడ్డి, దువ్వూరు రామ్‌మోహన్‌రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలుమాల సమర్పించడం అనంతరం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆశ్రమ కమిటీ సభ్యులు ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ ఆవరణంలో మన్‌కీబాత్ కార్యక్రమం టీవీ ద్వారా వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలకు సందేశాన్ని అందజేశారు. ఈ సందేశంలో చైత్ర నవరాత్రులు ప్రారంభమవుతున్నాయి. భారతీయ నూతన సంవత్సరం కూడా ఈ రోజే మొదలవుతుంది. ఈ రోజు మొదలుకొని రాబోయే కొద్ది రోజుల్లో మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ పండుగల సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రధాన మోడీ పేర్కొన్నారు. అదే విధంగా వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోండి పరీక్షల సమయంలో వాటి గురించి చర్చించాను. త్వరలో వేసవి సెలవులు రాబోతున్నాయి. పిల్లలు వాటి కోసం వేచి చూస్తున్నారు. కొత్త అభిరుచులను మెరుగుపరుచుకునేందుకు తగిన సమయం ఇది. వేసవి సెలవుల కోసం రూపొందించిన మై క్యాలెండర్ చిన్నారులకు ఎంతగానో ఉపకరిస్తుంది. అంబేద్కర్ జయంతి నాడు జరిగే పాదయాత్రలో పాల్గొనడం ద్వారా మీరంతా రాజ్యాంగ విలువల గురించిన సమాచారాన్ని అందరికి తెలియజేయగలుగుతారని మోదీ పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రొయ్యలగుంటపై మహిళ మృతి



**తోటపల్లిగూడూరు, మార్చి30, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం పంచాయతీలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. తోటపల్లిగూడూరు మండలం ఎస్సై ఇచ్చిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తోటపల్లిగూడూరు మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న అక్కయ్య ఆదిలక్ష్మీ తన సొంత రొయ్యలు గుంటలలో రొయ్యలకు మేత వేసుకుంటూ ఉండగా రొయ్యల గుంట గట్టుపై కరెంటు వైర్ దిగుబడి ఉండడంతో అది గమనించని ఆదిలక్ష్మీ ఆ వైపు కాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీన అక్కడికి చేరుకుని మ ఋతదేహాన్ని పరిశీలించి ఆమెను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మేకపాటికి మొలకా కృతజ్ఞతలు



**వింజమూరు, మార్చి30, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం వింజమూరులో కలిగిరి మండలం వైఎస్సార్‌సిపీ సీనియర్ నాయకులు మొలకా శ్రీనివాసులురెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల అనంతరం పార్టీని మరింత బలోపేతం చేయడానికి గ్రామ స్థాయి నుంచి పార్టీ పదవులను భర్తీ చేస్తున్నారు. ఈ నేపధ్యంలో మొలక శ్రీనివాసరెడ్డికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ జనరల్ సెక్రటరీ నియమితులయ్యారు. ఈ నేపధ్యంలో మొలకా శ్రీనివాసరెడ్డి తన అనుచర వర్గంతో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వింజమూరుకు వస్తున్న నేపధ్యంలో ఆయనను కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి పార్టీ అధిష్టానంకు తన పేరును సూచించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

## దామా మహేష్‌పై ఎమ్మెల్యే బహిష్కరణ

**వింజమూరు, మార్చి30, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండాపురం మండలం సీనియర్ నాయకులు యారవ కృష్ణయ్యపై కొండాపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు దామా మహేష్ ఎమ్మెల్యే సమక్షంలో యారవ కృష్ణయ్యపై దామా మహేష్ దాడి చేసిన ఘటనపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దామా తీరుపై ఆగ్రహించి మందలిచ్చారు. శనివారం రాత్రి వింజమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు ఇరు వర్గాలను పిలిపించి యారవ కృష్ణయ్యకు దామా మహేష్‌తో క్షమాపణ చెప్పించారు. మరో ఆరు నెలల పాటు కొండాపురం మండలంలో జరిగే తెలుగుదేశంపార్టీ కార్యక్రమాలలో పాల్గొనకుండా దూరంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పార్టీకి తనకు చెడ్డ పేరు తెచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లో క్షమించనన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమని నేతలందరూ సమన్వయంతో తనతో కలిసి నడవాలని అప్పుడే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా కూడా గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన కోవూరు నేతలు



**కోవూరు, మార్చి 30 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శిగా కోవూరుకు చెందిన మందా రవిని ఇటీవల ఎంపిక చేశారు. ఈ మేరకు ఆదివారం మాజీ మంత్రి , రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డిని కోవూరు మండలం యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కతో అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, కోవూరు వైసీపీ మండల అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, హరిబాబు, ప్రసాద్, చింటూ, చక్రి, సుబ్రహ్మణ్యం, మమత, తదితరులు ఉన్నారు.

## నందివాహనంపై శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి

**బుచ్చి మార్చి 30 ప్రభాతవార్త :** ఉగాది పర్వదినం పురస్క రించుకొని పెనుబల్లి గ్రామోత్స వంలో శ్రీమల్లి కార్జునస్వామి,కామాక్షితాయి అమ్మవారు నందివాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్స వంలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శిం చుకొని నైవేద్యాలు సమర్పించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



## జనసేన నగర కార్యాలయంలో ఉగాది వేడుకలు



**నెల్లూరు, మార్చి 30 ప్రభాతవార్త విద్య :** ఉగాది పండుగ సందర్భంగా ప్రజలకి శుభాలు కలగాలని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు . ఆదివారం నగరంలోని మాగుంట అలేవుట్‌లో గల జనసేన నెల్లూరు నగర కార్యాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఈదూరు శేష షణి శర్మ పంచాంగ శ్రవణం చేశారు. తెలుగుదనంతో జనసేన కార్యాలయంలో శోభాయ మానంగా మారింది. తొలుత మూర్తీభవించిన తెలుగు సాంప్రదాయ వస్త్రధా రణలో జనసైనికులు పాల్గొన్నారు. ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం తోనే పుణ్యఫలాలు కలుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం పేరుకు తగ్గట్టుగా చాలా సున్నితమైన సంవత్సరమని అన్ని విధాలుగా ఆశావహ దృక్పథంతో కొనసాగుతుందని, రాజు స్థానంలో సూర్యుడు మంత్రి స్థానంలో చంద్రుడు ఉన్నందున సమృద్ధిగా వర్షాలు పడతాయన్నారు. ఆదాయ వ్యయాలు రాశుల ను బట్టి మారుతున్నప్పటికీ, మొత్తానికి 96 వ్యయం, 93 ఆదాయంగా సుస్థిరమై న పాలన కొనసాగుతుందని ఈదూరు శేష షణి శర్మ తెలిపారు.అనంతరం సుజయ్ బాబు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. తొలుత ఈదూరు శేష షణి శర్మను .. సుజయ్ బాబు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోవూరు ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు రెడ్డి , రిజినల్ కోఆర్డినేటర్లు కోల విజయ లక్షి ్మ , గుడ్లూరు నాగరత్నం జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, సర్వేపల్లి నాయకురాలు వాణి భవాని, నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు నగర కార్యదర్శి ఆముదాల సుమంత్ , రూరల్ ఐటీ కోఆర్డినేటర్ చరణ్ రామ్ డివిజన్ ఇంచార్జులు , శ్రీమంతుల కిషోర్ , చిత్తూరు రాము పసుపులేటి శ్రీనివాసులు నాయుడు, నాగుర్ బాబు , పెదాడ ఆనంద్ రావు, రవి నగర వీరమహిళలు రేవతి , హైమావతి, మల్లిక నగర నాయకులు బూడిదావకం బాలు , నరసింహ, హరీష్, ఆనంద్, మణి , లోకేష్ , సిసింద్రీ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థను పునరుద్ధ రించాలంటూ ఆందోళన




**నెల్లూరు, మార్చి 30 ప్రభాతవార్త విద్య :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వాలంటీర్ల సోషల్ మరియు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం విఆర్సి సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా నాయకులు షేక్ మున్న షేక్ నాగూర్ మాట్లాడుతూ గత ఏడాది ఉగాదికి తీపి కబుర్లు అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఏడాదికావస్తున్న ఆ అంశాన్ని పాటించుకోలేదన్నారు. వాలంటీర్ వ్యవస్థకు ఉద్యోగ భద్రత కలిగిస్తామని చెప్పి వాగ్దానం చేసిన చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు 10,000 గౌరవ వేతనం, ఇస్తానని చెప్పి నేడు మాట మార్చి వాలంటీ వ్యవస్థ అనేది లేదని చెప్పడం సిగ్గు చెటన్నారు. 5000 జీతానికి వాలంటీ వ్యవస్థ కరోనా సమయంలో ప్రాణాలను పడంగపెట్టి ఎన్నో సేవా కార్యక్రమం చేస్తే ఇప్పుడు వాళ్ల గురించి పట్టించుకునే నాధుడే లేకపోవడం విచారకరమన్నారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలని నెరవేర్చాలని, వాలంటీర్ వ్యవస్థని పునరుద్దరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు వాళ్ళ కుటుంబాలు ఈరోజు రోడ్డుపాలన పడితే పట్టించుకోకపోవడం దారుణమనారు. తమను కొనసాగించకపోతే వాలంటీర్లు అంతా ఏకమై ఎమ్మెల్యే, మినిస్టర్ ఇళ్లను ముట్టి ముట్టడిస్తావని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాయి లక్షీ ్మ, రియాజ్,నాగార్జున,రేవతి, మధు,బాబయ్య,తదితరులు పాల్గొన్నారు

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై ఊరేగిన నృసింహస్వామి



**పెంచలకోన(రాపూరు),మార్చి30ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని ఆదివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు స్వర్ణ గరుడవాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా తెల్లవారుజామున 4 గంటలకు స్వామివారి మూలమూర్తికి అభిషేకం,పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9గంటలకు స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి మంగళవాయిద్యాలు,మేళా తాళాలతో,బోయిల గోవింద నామ స్వరణల నడుమ కోనలో స్వామి వారికి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవం నిర్వహించారు. 11 గంటలకు తెలుగుస ంవత్సరాది విశ్వవసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. 11.30కి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. రాత్రి గోనుపల్లిలో స్వామి వారికి ఉగాధి సందర్బంగా ఉత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన,వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ సీనీయర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇ వినోద్,సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, ఆనంద్, తదితరులున్నారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి,అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, సాయి స్వామి,మోక్షజ్ఞ స్వామి,నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో,శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## కుటుంబ సభ్యులతో ఉగాది సంబరాలు జరుపుకున్న కాకాణి



**నెల్లూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉగాది పండుగ సంద ర్భంగా కుటుంబ సభ్యులతో సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా మనమడు శౌర్య వర్ధన్ రెడ్డికి ఉగాది పచ్చడి తినిపించి, ఉగాది పండుగను ఆనందంగా తన కుటుంబంతో పాటు జరుపు కున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్ మార్చి 30 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఆదివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానిక బోసు బొమ్మ సర్కిల్ ప్రాంతంలో రబ్బిష్ లోడ్ తో వస్తున్న ఓ టిప్పర్ ను క్రాస్ చేస్తూ మోటార్ సైకిల్ పై వస్తున్న ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు టిప్పర్ చక్రాల కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాల పాలైన మరొకడిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన యువకుడు బీహార్ వాసిగా ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న నార్త్ ట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.